# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 24 నవంబరు, 2024 | పేజీలు : 5





డ్రగ్స్‌రహిత తెలంగాణే లక్ష్యం : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

వివరాలు మెయిన్‌లో

# విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

### మెను ప్రకారం భోజనం అందించాలి

### విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్



**ప్రజాపక్షం/దేవరకొండ :** విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు. శనివారం నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తి వంట గది, స్టోర్ రూంను పరిశీలించారు.స్టోర్ రూంలోకి ఎలుకలు, బల్లులు వంటివి రాకుండా శుభ్రంగా ఉంచాలని, ఎప్పకి స్టాక్ అప్పుడే వినియోగించాలని, నిలువ ఉంచవద్దని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులు ఆహారం నాణ్యత లోపం వలన ఇబ్బంది పడకూడదని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతు అశోక్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల కార్యక్రమాలను, సమయాన్ని అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డైనింగ్ హాల్‌ను తనిఖీ చేసి శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియల్ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడుతూ విద్యార్థినిలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు తర్వాత శుభ్రంగా చేతులను కడుక్కోవడం వంటివి పాటించాలన్నారు. పాఠశాలలో భోజనం, ఇతర సౌకర్యాలు బాగా లక్ష్యిస్తుండటం పట్ల ఆమె పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణిని అభినందించారు. విద్యార్థినులు ర్యాంకులపై కాకుండా చదువుపై దృష్టి సారించాలని విద్యార్థినిలకు బోధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది, లేదని విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం కింద ప్రతి రోజు ఇస్తున్న వివరాలు, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం గురించి అడిగారు. పాఠశాల పరిసరాలు, వంట గది, డైనింగ్ హాల్ శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఎలాంటి చిన్న లోపం రాకుండా చూసుకోవాలని, భోజనం నాణ్యత విషయంలో రాజీ పడవద్దని తెలిపారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శేరిపల్లి వద్ద స్థానిక ఎంఎల్‌ఏ బాలునాయక్‌తో కలిసి నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి స్థల సేకరణ పరిశీలన చేశారు.ఆ తర్వాత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని ఆమె పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, కమిషనర్, ఎంపిడివో డానియల్, సంబందిత అధికారులు ఉన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన

# ప్రజా విజయోత్సవాలు

### విజయవంతం చేయండి

### పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7కు సంవత్సర కాలం పూర్తి చేసుకుంటూ రెండవ సంవత్సరంలోకి అడుగిడుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్ లో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని హుజూర్ నగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయం నుండి శనివారం ప్రకటన చేశారు. ప్రతి ఒక్కరూ విజయోత్సవాలలో పాల్గొనాలని మంత్రి ఉత్తమ్ కోరినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. విజయోత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసేందుకు ముగ్గురు సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ లు సభ్యులుగా ఉంటారని ప్రకటనలో వివరించారు.

# ప్రభుత్వ పథకాలు అందించేందుకు చర్యలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని గోపాలపురం, బూరుగడ్డ గ్రామాలలోని ప్రతిఇంటికి ప్రజాపాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శరణ్ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పురస్కరించుకొని జిల్లా కలెక్టర్,సమాచార పౌరసంబంధాల అధికారి ఆదేశానుసారం జిల్లా లోని ప్రతిగ్రామంలో కళాజాత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో ఒకటైన మహిళలకు ఉచితబస్ పథకంలో భాగంగా బస్‌లలో ఫ్రీగా ప్రయాణం చేసే మహిళల కళ్ళల్లో ఆనందరం కనబడుతుందన్నారు. అలాగే ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గంట భిక్షం, పల్లెల లక్ష్మణ్, కుందమల్ల నాగలక్ష్మీ, ఒంటెపాక ప్రియాంక, నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని, మేడి ఇందిర, ఆయా గ్రామాల కార్యదర్శులు గిరిజ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ఆహారం విషయంలో

# శుచి, శుభ్రత తప్పనిసరి

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** రెసిడెన్షియల్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఆహారం విషయంలో శుచి, శుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మోట కొండూర్ మండలంలోని బాలికల బిసి రెసి డెన్షియల్ స్కూల్‌నూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న పప్పు, బియ్యం, గుడ్లు, తదితర వాటిని తనిఖీ చేశారు. ఎక్కువ కాలం నిల్వ ఉంచిన, పురుగు పట్టిన, తేది అయి పోయినా సరుకులను ఉపయో గించరాదని, నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని అన్నారు. విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాల న్నారు. తాజా కూరగాయల్ని ఉపయో గించాలన్నారు. వంట పాత్రలను కూడా శుభ్రం చేసి వండాలన్నారు. వంట వండే ప్రదేశాన్ని, విద్యార్థులకు వడ్డించే ప్రదేశాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నా రు. విరా మం సమయంలో రాగి జావను అదనపు కలె క్టర్ రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడు తూ జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎదుర్కోవ డానికి సిద్ధంగా ఉండాలన్నారు. భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధి కారి కృష్ణారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ జయలక్ష్మి, ప్రిన్సిపాల్ జ్యోతి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్వాతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి




**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** పట్టణంలోని సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్ డైమండ్ జూబ్లీ సెలెబ్రేషన్స్‌లో ముఖ్య అతిథిగా తెలంగాణ డైరీ డెవలప్మెం ట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్కూల్ పూర్వ విద్యార్థులు అన్ని రంగాల ఉన్నత స్థాయి లో ఉన్నారు. నల్లగొండ జిల్లా లోనే స్కూల్ కి గొప్ప పేరు, ప్రఖ్యాతి కలదన్నారు. స్కూల్ లో చదవడం విద్యార్థులు గొప్ప వరం గా భావించాలి. ప్రస్తుత విద్యార్థులు కూడా బాగా కష్టపడి చదివి ఉన్నత రంగాలలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్,పూర్వ విద్యార్థి తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాం రెడ్డి,ఉపాధ్యాయులు,పూర్వపు విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ప్రాతినిధ్యం




**ప్రజాపక్షం/నందికొండ:**స్థానిక మహాత్మా జ్యోతి బాపూలే గురుకు ల కళాశాల లో ఇంటర్ ఎం ఈసి మొదటి సంవత్సరం చదువుతున్న మణికంఠ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు నేడు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 9న నల్లగొండ లోని డాన్ బాస్కో కళాశాల లో జరిగిన జిల్లా స్థాయి పోటీలో తమ విద్యార్థి మణికంఠ అద్భుత ప్రతిభ కనబరిచి జయకేతనాన్ని ఎగురవేసి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన అన్నారు. నేడు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో మంచి ప్రతిభ కనబరిచి పతకంతో తిరిగి రావాలని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. విద్యార్థికి కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ అనీఫ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల న్యాయమైన డిమాండ్ పెన్షన్ పెంచాలి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధులు,వితంతువులు,ఒంటరి,బిడి,చేనేత కార్మికులతో పాటు వికలాంగులకు కూడా రూ.4వేలు నుండి 6వేలుపెన్షన్ అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పి మోసం చేసిందని బిజెపిజిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ అన్నారు.కలెక్టర్ రేట్ వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి దీక్షకుసంఘీభావం తెలుపుతూ అలాగే దీక్ష విరమింపజేశారు. అనంతరం మాట్లాడుతూ.అధికారంలో కొచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంతవరకు పెంచుతామన్న చేయూత ఆసర పెన్షన్ల మీద మాట్లాడకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ రేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వికలాంగుల సమస్యను ప్రభుత్వం పట్టించుకోవడం. రాష్ట్ర ప్రభుత్వానికి వృద్ధుల పైన వితంతువుల పైన వికలాంగుల పైన ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందన్నారు.. నవంబర్ 26 తారీకు రోజున ఇంద్ర పార్క్ లో జరిగే పెన్షన్ దారుల ఆవేదన ధర్నా కార్యక్రమానికి ముందే కాంగ్రెస్ ప్రభుత్వ స్పందించి వాళ్ళ న్యాయపరమైన. డిమాండ్ లపైన స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ. రమణ మూదిరాజ్. జిల్లా కన్వీనర్ కొమ్ము హరికుమార్. జిల్లా కో కన్వీనర్ వీరబోయిన సైదులు యాదవ్. సీనియర్ నాయకులు చిలుముల జలంధర్. జిల్లా మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి.రాష్ట్ర మహిళా నాయకురాలు రెడ్డి మాస్ఇంద్రిరా చౌదరి. పాల్వాయి సుధాకర్.పెరమ్మల రవి. జిల్లా భాస్కర్. నరసింహ గౌడ్ దశరథ. లక్ష్మయ్య. సత్యనారాయణ మంగమ్మ భాగ్యమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐది కీలక పాత్ర



**ప్రజాపక్షం/ (నల్లగొండ) కేతపల్లి :** భారత దేశ స్వాతంత్ర సమరంలో, తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో సిపిఐ ప్రముఖ పాత్ర వహించడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. కేతపల్లి మండలం లోని గుడివాడ గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక పోరాటాలకు ఆలవాలమై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను వెంటనే అమలు పరచాలని ఆయన కోరారు. మండలంలో మూసి పునరుద్ధా నీకరణ పనులు చేపట్టి మూసిని శుద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గౌనీ లక్ష్మి నరసయ్య, మండల కన్వీనర్ ఊట్కూరు నరసింహారాజు, జాజాల జంగయ్య, గోలి అంజయ్య, సూరారపు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావ్యతిరేక విధానాల పై ఉద్యమాలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కున్ రెడ్డి నాగిరెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం నాలుగో మండల మహాసభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు, దేశంలో 3 వ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమిలి ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ఇది ఫడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నా రు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు,

## గురులకు పాఠశాల, ఎస్‌సి హాస్టల్‌లో వైద్య శిబిరం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల ప్రకారం డాక్టర్ విజయ్ డాక్టర్ హారిక శనివారం గురుకుల పాఠశాల, బాయ్స్ ఎస్సి హాస్టల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. హాస్టల్లోని కిచెన్ వంట సామాగ్రి చుట్టుపక్కల పరిసరాలనుతనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పిల్లలందరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు. ఈ వైద్య శిబిరాలలో వైద్య సిబ్బందితో పాటు ఆశాలు పాల్గొన్నారు.

# చండూరులో బిజెపి సంబరాలు



**ప్రజాపక్షం/చండూరు :** శనివారం వెలుబడిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఆద్వర్యంలోని మహాయుతి కూటమి 224 సీట్లతో అఖండ విజయం సాధించడంతో చండూరు పట్టణంలో చండూరు బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆద్వర్యంలో బాణాసంచకాల్చి , స్వీట్లు పంచి సంబరాలను నిర్వహించుకున్నారు. పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 224 సీట్లతో అధికారాన్ని దక్కించుకోవడంతో అక్కడి ప్రతిపక్షాలు ఖంగుతిన్నాయని అన్నారు. మహాయుతి కూటమిలో అత్యధిక అసెంబ్లీ సీట్లు సాధించిన బిజెపికే సీఎం పదవి ఇవ్వాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు నిదర్శనం అని అన్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండ్ డైరెక్టర్ బోడ ఆంజనేయులు , రాష్ట్ర స్టడి సర్కిల్ అధ్యక్షుడు భూతరాజు శ్రీహరి, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున,రావిరాల శ్రీను, దేవదాసు, సామవెంకటరెడ్డి, శివ పాల్గొన్నారు.

## బిసి సంఘం మీటింగా... కుల సంఘాల మీటింగా



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి** శనివారం మండల కేంద్రం లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసిల సమర భేరి పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. సమా చారం లేకుండా కొన్ని కులాల వారితో ఒక ప్రైవేట్ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం అది బీసి సంఘం మీటింగా లేదా కుల సంఘాల మీటింగా అని మున్ను రుకాపు సంఘం నియోజకవర్గం కో ఆర్డినేటర్ కోట్ల జగదీష్ పటేల్ శనివారం ఒ ప్రశ్నించారు. కొందరే సమావేశం నిర్వహించుకోవడం పద్ధతి కాదన్నా రు. బిసిల ఐక్యతలో లోపాలు ఉన్నాయని, గతంలో నియోజకవర్గ స్థాయిలో సమా వేశం నిర్వహించిన సమాచారం లేకపోవడం బాధకరం అని అన్నారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు, మార్కెట్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్లకి సమాచారం ఇవ్వలేదని అన్నారు. అందరిని కలుపుకొని ఇకపై సమావేశం నిర్వహించాలని సూచించారు.

## 25వ తేదీన బిసిల సమరభేరి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నవంబర్ 25వ తేదిన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే బిసిల సమరభేరిని విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండల కేంద్రంలో బిసిల సమరభేరి పోస్టర్, కరపత్రాలను బిసి నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసిలకు విద్యా, ఉద్యోగాలాలలో రిజర్వేషన్లను జనాభా ప్రకారం 27 నుండి 56 శాతంకు పెంచాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెబోయిన లింగంయాదవ్, నాయకులు బొడ్డుపల్లి శంకర్, జటమోని యాదయ్య, గిరి వెంకటయ్యగౌడ్, తోటపల్లి శ్రీనివాస్, మేడిపల్లి జంగయ్య, ఏ.రాము, ఎం.యాదయ్య, ఎస్.శ్రీనివాస్‌చారి, గోవర్ధన్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తీర్చాలని వినతి



**ప్రజాపక్షం/గుండాల** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బండ కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలను తీర్చాలని శనివారం భువనగిరిలో జరుగుతున్న కరెంట్ సమస్యల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గద్వాల్ ఉపేంద్ర ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి విద్యుత్ స్థంబాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని దానితో వైర్లు పూర్తిగా కిందకి జారీ పోయి ప్రమాదకరంగా మారాయని ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉన్నారని తక్షణమే అధికారుల స్పందించి త్వరితగతిన పాడైన విద్యుత్ స్థంబాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లను మరమ్మతులు చేయాలని కోరారు.

## జర్నలిజంలో పిహెచ్‌డి పట్టా పొందిన రవికుమార్



**ప్రజాపక్షం/దేవరకొండ :** నేడు సమాజంలో మీడి యా పాత్ర ఎంతో కీలకమైనది, అలాంటి మీడియా భవిష్యత్ తరానికి నిర్మాతలైన చిన్నపిల్లలకు మీడి యా ఇస్తున్న ప్రాముఖ్యత ఏస్థాయిలో ఉందనే విష యంపై పరిశోధన ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి జర్నలిజం విభాగంలో బాలల హక్కులు మీడియా కవరేజి అనే అంశంపై నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణానికి చెందిన తూటుపల్లి రవికుమార్ సినియర్ ప్రొఫెసర్ పి.యల్ విశ్వేశ్వర్ రావు పర్య వేక్షణలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. రోజురోజుకు చిన్నపిల్లలపై సమాజంలో జరుగుతున్నటువంటి ఆకృత్యా లు, ప్రభుత్వాల నుండి వారికి ఇస్తున్నటువంటి వివిధ రంగాలు (విద్యా, వైద్యం) ఇతర విషయాలలో చిన్న పిల్లలకు దిక్సూచిగా ఉంటున్న మీడియా భవిష్యత్ తరానికి ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని పరిశోదించినట్లు తెలిపారు.

## జర్నలిస్టు రాజుకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని తాళ్ళగడ్డకు చెందిన లోకల్ చానల్ జర్నలిస్టు తాళ్ళపల్లి రాజు శనివారం అనారోగ్యంతో మరణించారు. ఆయన పార్ధివదేహానికి ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు జహంగీర్, అనంతుల యాదగిరితో పాటు వివిధ పార్టీల నాయకులు, సిపి ఐఎంఎల్ న్యూడెమోక్రసి నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రజా, విద్యార్థిసం ఘాలనాయకులునివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## అయ్యప్పస్వాములకు అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):**మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన మా దాస్ సైదులుశైలజదంపతులు అయ్యప్ప, ఆంజ నేయ, శివ స్వాములకు శనివారం అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వాములకు అరటిపండ్లు, తమల పాకు తాంబూలంఅందజేసి ఆశీర్వదాలు పొందారు.

## ఘనంగా అనగాష్టమి వ్రతం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:**జిల్లా కేంద్రం సాయి నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో శనివారం అష్టమును పురస్కరించుకొని అనగాష్టమి వ్రతంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి సమేత అనఘా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలతో సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు విశ్వేశ్వర శర్మ, గంగాధర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందించేందుకు చర్యలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండల కేంద్రంతోపాటు, మండల పరిధిలోని గోపాలపురం,బూరుగడ్డ గ్రామాలలోని ప్రతిఇంటికి ప్రజాపాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శరణ్ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పురస్కరించుకొని జిల్లా కలెక్టర్,సమాచార పౌరసంబంధాల అధికారి ఆదేశానుసారం జిల్లా లోని ప్రతిగ్రామంలో కళాజాత ప్రదర్శరన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో ఒకటైన మహిళలకు ఉచితబస్ పథకంలో భాగంగా బస్‌లలో ఫ్రీగా ప్రయాణం చేసే మహిళల కళ్ళల్లో ఆనందరం కనబడుతుందన్నారు. అలా గే ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గంట భిక్షం, పల్లెల లక్ష్మ ణ్, కుందమల్ల నాగలక్ష్మి , ఒంటెపాక ప్రియాంక, నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని, మేడి ఇందిర, ఆయా గ్రామాల కార్యదర్శులు గిరిజ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## వేసెక్టమి ఆపరేషన్‌పై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** కుటుంబ నియంత్రణ కోసం మగవారికి నిర్వహించే వేసెక్టమి ఆపరేషన్‌పై మండల వైద్యాధికారులు, మల్టీపర్పస్ హెల్త్ అసిసెంట్లు(ఎం)లు మగవారికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. శనివారం జిల్లా వైద్యాధికారి కార్యాయంలో కుటుంబ నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా స్త్రీలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం నిలిపివేసినట్లు తెలిపారు. కుటుంబ నియంత్రణ కోసం తాత్కాలిక పద్ధతులు పాటించే వారు మగవారికి శాశ్వత పద్ధతి వేసెక్టమి ఆపరేషన్ చేయించుకోవాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఐదు కేసులకు తగ్గకుండా తీసుకోవాలని మండల వైద్యాధికారులనుసూచించారు. ఈనెల 28 నుండి డిసెంబర్ 4 వరకు జిల్లా జనరల్ ఆసుపత్రిలో వేసెక్టమి ఆపరేషన్లు మగవారికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటి డిఎంహెచ్‌ఓ డాక్టర్ చంద్రశేఖర్, పోగ్రాం అధికారులు డాక్టర్ అనితరాణి, డాక్టర్ నాజియా, స్టాటిస్టికల్ అధికారి వీరయ్య, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి మత్స్యగిరి, డిపిఓ ఉమా పాల్గొన్నారు.

## వైభవంగా అయప్ప మహా పడిపూజ



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్;** శనివారం పట్టణంలోని గౌతమ హై స్కూల్ పరిధిలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణంతో స్వాములు ఆడి పాడారు,దీంతో అక్కడ ఆధ్యాత్మిక త వెల్లివిరిసింది ,అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్య ప్ప మహాపడిపూజ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపను పొందారు. అనంతరం అయ్యప్ప స్వాములకు,భక్తులకు అన్నదానం చేపట్టారు. హరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవస్థానం అధ్యక్షులు కొలనుపాక రవికుమార్, ఆలయ ప్రధాన గురుస్వామి,నోముల శ్యామ్, ఉప గురుస్వామి,కలిశన్ అశో క్ బండవెంకటేశ్వర్లు ,బొడ్డు శంకర్,లక్ష్మీనాథ్ ,మేడం విశ్వ ప్రసాద్ ,కోరెళ్ళ వెంకటేశ్వర్లు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఎంజియు వివిధ శాఖలకు అధికారుల నియామకం



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పలువురు అధికారులకు స్థానభ్రంశం కల్పిస్తూ మరి కొందరకి నూతన బాధ్యతలను అప్పగిస్తూ ఉప కులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ నిర్ణయించారు. సంఘటీతంగా, ప్రణాళిక బద్ధంగా విశ్వవిద్యాలయ సర్వముతో ముఖాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. మౌలిక వసతుల డైరెక్టర్‌గా ఆచార్య ఆకుల రవి, స్టూడెంట్ సఫైర్స్ డైరెక్టర్గా డా.శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ గా ఆచార్య అన్నపూర్ణ ఆర్ఎస్ బుట్టి, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా డా తిరుమల, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కోఆర్డినేటర్ గా డా చింత శ్యాం సుందర్ లను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాలా రవి. ఈ సందర్భంగా నూతన నియామక పత్రాలను ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ చేతులమీదుగా తన కార్యాలయంలో అందుకున్నారు. సహ అధ్యాపకులు ,ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొననున్న హన్యానాయక్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంతర్జాతీయ అమెరికన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ వారు లెజెండరీ వరల్డ్ లీడర్‌షిప్ అవార్డు విద్యా, వైద్యం, సమాజ సేవలకు గుర్తింపు ప్రముఖుల చేతులమీదుగా తమిళనాడులోని తిరు చనపల్లిలో అవార్డుల ప్రదానోత్సవానికి మిర్యాలగూడకు చెందిన ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్‌ను సంస్థ వారు ఆహ్వానించారు. హన్యానాయక్ అవార్డుల ప్రధానోత్సవానికి ఆదివారం వెళ్లనున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 25వ వార్డుకు చెందిన గంధం వెం కన్నకు రూ.44వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు ఇన్‌చార్జి గోదాల జానకి రాంరెడ్డితో కలిసి బాధితునికి చెక్కును అందచేసి మాట్లాడారు. సీఎం సహాయ నిధిని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిట్ల శ్రీనివాస్, పోగుల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంకు తరలిన నాయకులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంకు హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి, ఎమ్‌జె.ఎఫ్‌ల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎమ్ఆర్‌పిఎస్ రథ సారధి మంద కృష్ణ మాదిగ పోరాటంతో ఎస్సీ వర్గీకరణకై సుప్రీం కోర్టు తీర్పును ఇవ్వడం జరిగిందని, ఆ తీర్పును అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంనందున నల్లగొండలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, గుండెపంగు బాబు మాదిగ,ఒగ్గు విశాఖ మాదిగ,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్



**ప్రజాపక్షం/కోదాడ:** కొనుగోలు కేంద్రాల్లో ట్యాగులతో సంబంధం లేకుండా ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తమ్మర ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి మాట్లాడారు. సన్నధాన్యం విక్రయించిన ప్రతి బస్తాకు ట్యాగులు వేయాలంటూ ప్రభుత్వం నిబంధన పెట్టడంతో రైతులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. సరిపడా ట్యాగులురాక కేంద్రంలో ధాన్యం ఎక్కడికక్కడే రాశులుగా ఉన్నాయని, 26 నుండి భారీ వర్షాలు, తుఫాన్ వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ట్యాగులు సరఫరా చేయాలన్నారు. లేనిపక్షంలోట్యాగులతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాల న్నారు. రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మహిళలను హింసకు గురి చేయొద్దు




**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** ప్రతినిత్యం మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ప్రసూతి వైద్య నిపుణుల సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు డాక్టర్ కె వసంత కుమారి, రాపోలు మంజుల అన్నారు.మహిళ హింసకు వ్యతిరేకంగా నల్లగొండ ప్రసూతి వైద్య నిపుణుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. మానసిక లైంగిక గృహహింసకు గురవుతున్నారని వాటి దుష్ప్రమాణాలను అరికట్టేందుకు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.సమాజంలో ఉన్న అన్ని వర్గాల వారు కలిసి ఐక్యంగా ఉండాలని ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు సమావేశాలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రసూతి సంఘం వైద్య నిపుణులు రాజేశ్వరి ప్రవీణ్, సుకన్య, లీలావతి, ఝాన్సీ,నిరంజన్, రమేష్, రాంబాబు, సంతోష్ , ఖదీర్, సిటీం సీఐ సైదులు, ఎస్ఐ అంజలి ,దీప్తి సాయి నర్సింగ్‌కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యాసాయిబాబా జయంతి వేడుకలు



ప్రజాపక్షం/కోదాడ: శ్రీభగవాన్ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలను శనివారం కోదాడ పట్టణంలోని అజాద్‌నగర్‌లో గల సాయిమందిరంలో శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి అభిషేకాలు, సుప్రభాతము, అస్టోత్తర పూజలు, తీరొక్క పూలతో స్వామి వారిని అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి ఒటూ సాయి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం సేవా సమితి వారు పండ్లు, బ్రెడ్లు, విభూదిని పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

✻ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం



ప్రజాపక్షం/చండూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. మండలంలోని చామలపల్లి గ్రామానికి చెందిన కాటం చందన తండ్రి నాగేష్ కు మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును శనివారం చామలపల్లి గ్రామంలో ఓంకారం పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా ఓంకారం మాట్లాడుతూ సీఎం సహాయనిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచమల్ల మణిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గండెల ప్రతాప్ , నాయకులు కట్టెకోల రామేశ్వరరావు, మేక పాపిరెడ్డి, కాటం రవిగౌడ్, మేక రాజవర్ధన్‌రెడ్డి, నేర్లకంటి గోపాల్, గిరి మల్లయ్య, నేర్లకంటి రవి , పెందోట గణేష్, కొడల్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళి వర్ధంతి



ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ చంద్రమౌళి గౌడ్ వర్ధంతి వేడుకలను వారి కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పార్టీలకతీతంగా పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మచ్చ చంద్రమౌళి గౌడ్ చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. మచ్చ శ్రీదేవి, మాజీ సర్పంచ్ మచ్చ వసంత శ్రీనివాస్ గౌడ్, బలరాం గౌడ్, బూడిద సాయి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బాల్ నరసింహ, నాయకులు రామ గౌడ్, రాగుల బలరాం, ఈశ్వర్ గౌడ్, రాజన్ నాయక్, రవీందర్ రెడ్డి, బాను, సుధాకర్ రెడ్డి, కుమార్, రాజు యాదవ్, శ్రీనివాస్,

# 26న ర్యాలీ మోటార్ సైకిల్ ర్యాలీ



ప్రజాపక్షం/సూర్యాపేట: రైతులు, కార్మికుల పరిరక్షణ కోసం ఈనెల 26న జిల్లా కేంద్రంలో జరిగే మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పని గంటలను పెంచుతున్నారని అన్నారు. ప్రైవేటీకరణ ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని పెట్టుబడిదారులకు కారుచౌకగా కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుందన్నారు. దీని ఫలితంగా మరింత నిరుద్యోగం పెరిగి ఆర్థిక సంక్షోభం విపరీతంగా పెరిగిపోతుందన్నారు. గత పది సంవత్సరాల్లో బడా పెట్టుబడిదారులు కట్టాల్సిన 20లక్షల కోట్ల రూపాయలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఈ తప్పుడు విధానాలు వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని, పరిశ్రామిక రంగాన్ని పరిరక్షించాలని సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ నుండి వాణిజ్య భవన్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, నాయకులు బచ్చలకూర స్వరాజ్యం పాల్గొన్నారు.

## సీనియర్‌ర్లు జూనియర్లలకు మార్గదర్శకంగా ఉండాలి



కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ



ప్రజాపక్షం/కోదాడ: సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం కిట్స్‌మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత వేడుకలు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో ఉన్నారని, జూనియర్ విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జునరావు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలతో కళాశాల రాష్ట్రంలో పేరుగాంచిందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ, హెచ్‌వోడీలు రమేష్, జనార్ధన్, స్రవంతి,పాల్గొన్నారు.

## 25న హన్మకొండలో దివ్యాంగుల హక్కుల రాష్ట్ర సదస్సు



ప్రజాపక్షం/మునగాల: భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర సదస్సు ఈనెల 25న హన్మకొండలో జరగనున్నట్లు ఈ సదస్సుకు వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేసేందుకు మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. ఈనెల 25న హన్మకొండలో జరిగే సదస్సుకు అన్ని జిల్లాలోని రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి, గోగుల శేఖర్‌రెడ్డి, ఆరూరిబాబు, అల్వాల రమేష్, గుమ్మడెల్లి ఆంజనేయులు, దారావత్ లచ్చు, జక్కిరి నర్సమ్మ, భూతం వెంకటమ్మ పాల్గొన్నారు.

# చండూరులో దొంగలు హల్‌చల్

✻ 25 తులాల బంగారం అపహరణ



ప్రజాపక్షం/చండూరు : చండూరులో గత రెండు సంవత్సరాల నుండి వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. దొంగలకు ఏది కనబడితే అది దోచుకొని పోతుతున్నారు. గత సంవత్సరం చండూరు లోని హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద సందులో తోకల యాదయ్యకు చెందిన మేకలను దొంగలు తీసుకొని వెళ్లారు ఇప్పటి వరకు దొంగల ఆచూకి దొరకలేదు. ఇటీవల కాలంలో మాదగోని ప్రతాప్ ఇంట్లో చొరబడి 2తులాల బంగారు మేడ గొలుసును రాత్రి సమయంలో దొంగలు ఇంట్లో చొరబడి ఎత్తెకెళ్లారు , భాదితుడు చండూరు పిఎస్‌లో ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్న దొంగల ఆచూకి లభించలేదు. శుక్రవారం రాత్రి చండూరు పట్టణంలో మొగుదాల కవిత భర్త ఆంజనేయులు ఇంట్లో అర్ధరాత్రి వేళ ఇంటి వెనక నుండి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో బీరువాలో ఉన్న లాంగ్ చైన్, చంద్రహారం, నక్లేస్, ,చైన్ ,రింగులు చెవి కమ్మలు, బిస్కెట్ బంగారం మొత్తం 25 తులాల బంగారం, 50తులాల వెండి తోపాటు 70వేల రూపాయల నగదును దొంగలు దోచుకొని వెళ్లినట్లు బాధితురాలు మొగుదాల కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చండూరు ఎస్‌ఐ ఎన్. వెంకన్న తెలిపారు.

## సర్వీస్ రిజిస్టర్లు బహూకరణ



ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్): మండలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఉపాధ్యాయులకు శనివారం పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ రిజిస్టర్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్ రవి, ఎంఎన్‌ఓ వస్రం నాయక్, అనంతారం, గాజుల మల్కాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ప్రభాకర్, పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు సంధ్యాల వినోద్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శివ శంకర్, గవాస్కర్ రెడ్డి, జమాల్ షరీఫ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మహిళ ప్రయాణికులకు లక్కీ డ్రా బహుమతులు



ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట డిపో నుండి నల్గొండ, హైద్రాబాద్, హనుమకొండ రూట్‌లలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళ ప్రయాణికులను శనివారం లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటి రీజినల్ మేనేజర్ ఎస్ మాధవి మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ రూట్లలో ప్రయాణించే మహిళ ప్రయాణికులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ బి సైదులు, డిపో సిబ్బంది, విజేత మహిళలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్



ప్రజాపక్షం/సూర్యాపేట (పెన్‌పహాడ్): మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల, విద్యార్థుల వసతి గృహాన్ని శనివారం మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ ధరావత్ లాలు నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వ మెను ప్రకారం రుచి, సుచికరమైన ఆహారం అందించాలన్నారు. హాస్టల్‌లో నిల్వ ఉన్న వంట సామాగ్రిని పరిశీలించారు. పాఠశాలకు వాచ్‌మెన్‌ను ఎంపిక చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తామన్నారు. ఆయన వెంట ఎంఆర్‌ఐ రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## వీరేశంకు హోంమంత్రి పదవి ఇవ్వాలి



ప్రజాపక్షం/ రామన్నపేట: తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు రాష్ట్ర హోంమంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, భీమ్ అధ్యక్షుడు మేడి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం నిరం తరం కృషి చేస్తూ కరోనా సమయంలో అండగా నిలిచి సమస్యలపై 24గంటలు పనిచేసే వ్యక్తి వేముల వీరేశం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణాలో అత్యధికంగా ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచిన వ్యక్తి అన్నారు. ప్రభుత్వం మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరిలోని రాయగిరిలో యూనిటీ ఫార్మసీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో ఫార్మసీ వారోత్సవాల తీమ్ థింక్ హెల్త్ థింక్ ఫార్మసీ మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత, రాజీవ్, ఇస్మాయిల్, ప్రియాంక, అమూల్య, సాహితీ, పారిజాత, అమర్నాథ్, నాగరాజ్, అహ్మద్,బాలరాజు, దివ్యపాల్గొన్నారు. నిర్వహిం చిన వ్యాసరచన పోటీలు క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు.

## జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయం చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ



**ప్రజాపక్షం/భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా గ్రంథాలయం కార్యాలయాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.అవేస్ చిస్తీ సందర్శించినారు. కార్యలయంలో నెలకొన సమస్యల గురించి అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మజాహర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో గల మిట్ట కంటి రాణి, బుచ్చి రెడ్డి ఏకైక పుత్రిక సుప్రియ వివాహానికి పిఆర్ ఫౌండేషన్ అధినేత పివి శ్యాంసుందర్ రావు రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం పొట్ట నవీన్ కుమార్ వారి కుటుంబాన్ని సందర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంపటి సుదర్శన్, దేవరుప్పల శ్రీధర్, పొట్ట మహేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/మోటకొండూర్:** ఇటీవల అనారోగ్య కారణంగా ఆకస్మిక మరణం చెందిన కొల్లూరి పోశయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటానని పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి భరోసాని కల్పిస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా క్రియశిలా సభ్యత్వ ఇంచార్జ్ బొట్టు కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**ప్రజాపక్షం/యాదాద్రి :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్పోరట్స్ మీట్‌లో భాగంగా శనివారం 10 నుండి 17 సంవత్సరంలోపు బాల బాలికలకు 18 నుండి 54 సంవత్సరంల వరకు గల స్త్రీ, పురుష దివ్యాంగులకు రన్నింగ్, చెస్, క్యారమ్స్, షాట్ పుట్ మొదలైన ఆటల పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.గంగాధర్ ఆధ్వర్యంలో భువనగిరి బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ఆవరణ యందు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరికంటే ఏమి తక్కువ కాదని, గత ఒలంపిక్స్‌లో పాల్గొని స్వర్ణ పథకాలు సాధించుకున్నారన్నారు. ఇది సాధారణ విషయం కాదని 2028 సంవత్సరలో జరిగే ఒలంపిక్స్‌లో కూడా పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయికి వెళ్లి స్వర్ణ పథకాలు సాధించుకునీ రావాలని దివ్యాంగులు ముందుండాలని ఆశిస్తున్నామని తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు,జిల్లా యువజనలు, క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపి రెడ్డి, సిడిపిఓ ఏస్.శైలజ, ప్రభుత్వ హై స్కూల్ హెడ్మాస్టర్ రవికుమార్, జిల్లా సంక్షేమ కార్యాలయ సూపర్నెంట్ జీ.శశికళ, దివ్యాంగ సంఘాల కమిటీ మెంబర్లు, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది 8 మంది పీఈటీలు పాల్గొన్నారు.

## గురుకుల హాస్టల్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి జిల్లా కేంద్రంలో గురుకుల హాస్టల్‌ను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించినారు. విద్యార్థులకు అందుతున్న విద్య భోజనం సదుపాయాలను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొల్పుల అమరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవ పట్నం రమేష్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, ఎండి అజీమ్ వుద్దీన్, తాడూరి బిక్షపతి, సుర్పంగా సుభాష్, పెంట నితిన్, నాగులు, కాలేరు లక్ష్మణ్, ఎండి. ఖాజామ్, ఎండి.నాయిమ్, దర్గాయి గణేష్, మొత్కపల్లి సైదులు, గౌటి సతీష్ పాల్గొన్నారు.

## తుర్కపల్లి పాఠశాలలో ట్రైబల్ ట్రెడిషనల్ ఫుడ్ ఫెస్టివల్



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ఆదివాసి స్వతంత్ర సమర యోధుడు భగవాన్ బిర్సముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్ జాతీయ గౌరవ్ దివాస్ కార్యక్రమాలలో భాగంగా శనివారం తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ భోజ్, ట్రైబల్ ట్రెడిషనల్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మి, ప్రధానోపాధ్యా యులు రాపెల్లి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రకరకాల సంప్రదాయ వంటలను తీసుకొచ్చి ప్రదర్శించి వాటి యొక్క పోషక విలువలు గురించి తెలియజేయడం సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల మనం మర్చి పోతున్న స్థానిక వంగడాల ప్రాముఖ్యత తెలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ వంటకాలను రుచి చూశారు. ముఖ్యంగా విద్యార్థులు చేసుకువచ్చిన జొన్న రొట్టెలు, గోంగూర కాయ తొక్కు, తైద అంబలి, తైద రొట్టెలు, సద్దన్నం లాంటి సాంప్రదాయ గిరిజన వంటలు ఆకట్టుకున్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఉపాధ్యాయులు ముసుకుల సుజాత, బండి మధుకర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేసా శ్రీనివాస చారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, శ్రీరాంభట్ల మాధురి, బాశెట్టి విష్ణు, బీరవెల్లి హరిత, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమౌళి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప పడిపూజ



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరిలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాల యంలో అయ్యప్ప పడిపూజను దాతలు చెన్న స్వాతి మహేష్, కరిపే మనీష్, ఇంకొల్లు సురేం దర స్వామి, ఆర్.నరేంద్ర శర్మ, నిరాకర్ సాహు పంతులు ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, కార్య దర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కొలుపుల అమరేందర్, తుమ్మల పాండు, మండల పార్టీ అధ్యక్షులు పాండు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురు స్వామి, శ్యాంసుందర్ ఘటాని, చీకటిమల్ల రాములు, పాలకుర్తి వేణుమాధవ్, గాదె శ్రీనివాస్, జిడిగం లక్ష్మ య్య, ఉపేష్ నామోజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 600 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఎంఎస్ఎన్ ఆర్గానిక్ పరిశ్రమ మెఘా హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో గల ఎంఎస్ఎన్ ఆర్గానిక్ పరిశ్రమ వారు హైదరా బాదులోని మల్లారెడ్డి నారాయణ వైద్య కళాశాల సిఎన్ఆర్ న్యూరో సర్జికల్ వారి సహకారంతో మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో శనివారం మేఘ హెల్త్ క్యాంపును భువనగిరి రూరల్ సీఐ బీబీనగర్ ఎస్‌హెచ్ఓ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెస్ ఆర్గానిక్ గ్రూప్ యజమాని పద్మనా భన్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మలగారి శ్రీనివాస్, సంజీవయ్య కాలనీ అధ్యక్షులు పొట్ట నరసిం హలు జ్యోతి ప్రజ్వలన చేసి హెల్త్ క్యాంపులు ప్రారంభించారు. సిఐ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పరిశ్రమ యజమాన్యం ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేయడం, అభిన ందనీయమని ప్రతి ఒక్కరూ సమాజ సేవ కోసం కృషి చేయాలని కోరారు. సుమారు 200 మం దికి వివిధ పరీక్షలు బిపి, షుగర్, కొలెస్ట్రాల్,టుడీ ఈకో, కంటి పరీక్షలు, దంత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులతో పాటు కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, సంజీవయ్య కాలనీ మాజీ అధ్యక్షులు పొట్ట నవీన్, ఆర్గానిక్ హెచ్ఆర్‌కెవెల్‌యన్ మూర్తి, హెచ్ఆర్ వెంకట్ రెడ్డి, పరిశ్రమ మేనేజర్ ప్రబాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యత గల భోజనం అందించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మకమైన విద్య తోపాటు క్వాలిటీ ఫుడ్ మెనూ ప్రకారం ప్రమాణాలు పాటించాలని ఎమ్మార్వో మహేందర్‌రెడ్డి హాస్టల్ వార్డెన్‌లను ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఆయన పట్టణ పరిధిలోని కస్తూర్బా మోడల్ స్కూల్, బీసీ సంక్షేమ హాస్టల్ వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన ఆహారం పరి శుభ్రత విద్య విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రత్యేక తరగతులు రీడింగ్ వంటివి నిర్వహి స్తున్నారా అని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు వంట సరుకులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, బీసీ హాస్టల్ వార్డెన్ కరుణశ్రీ, ఇన్చార్జి ఉపాధ్యాయులు ఆయన వెంట ఉన్నారు.

## పాఠశాలలో సైన్స్ ఇంటరాక్టింగ్ ప్రోగ్రాం




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మండలంలోని చాడా జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రిమియర్ ఎక్స్‌ఫ్లోసీవ్ లిమిటెడ్ కాటపల్లి, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రి డెక్కన్ లోకల్ సొసైటీల సౌజన్యతో సైన్స్ ఇంటరాక్టింగ్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిమియర్ ఎక్స్‌ఫ్లోసీవ్ లిమిటెడ్ ఎండి టివి.చైదరి, డైరెక్టర్ దుర్గాప్రసాద్, సంస్థ జనరల్ మేనేజర్ హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను పెంచడానికి విద్యార్థులకు దోహదపడే అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం ఎం.బాలగంగాధర్ రెడ్డి, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రి డెక్కన్ లోకల్ సొసైటీ ప్రొఫెసర్ జయతీర్ధరావు, ప్రొఫెసర్ వెంకటరమణ, ఎన్‌వి శాస్త్రీ, సి.సుఖనందన్‌రెడ్డి, పి.యాదిరెడ్డి, జి.యాదిరెడ్డి, గ్రామస్తులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, వెంకన్న, పాల్గొన్నారు.